
స్పైడర్ వెబ్
MVS
PUBLICATIONS
మధుబాబు

# స్పైడర్ వెబ్

(షాడో స్పై థ్రిల్లర్)

రచన

మధుబాబు

© Author

© Madhu Baabu

*This digital book is published by -*

[కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.]

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

*All rights reserved.*

*No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.*

# స్పైడర్ వెబ్

అడ్డువచ్చిన మేఘాలను చీల్చుకుంటూ వేగంగా ప్రయాణిస్తోంది బ్రిటీష్ ఓవర్‌సీస్ ఎయిర్‌వేస్ వారి బోయింగ్ విమానం.

ఎయిర్ హోస్టెస్ అందిస్తున్న పానీయాలను సేవిస్తూ కులాసాగా కబుర్లు చెప్పుకుంటున్నారు ప్రయాణీకులు.

ప్లెజెంటుగా వుంది విమానంలోని వాతావరణం. అసలు ప్రయాణం చేస్తున్నట్లే లేదు.

సగం కాలిన సిగరెట్‌ని ప్రక్కనే వున్న యాష్ ట్రేలో పడవేస్తూ కనుచివరల నుంచి ప్రయాణీకులనందర్నీ జాగ్రత్తగా పరికించాడు షాడో.

"వాట్ హేపెన్డ్ సార్? మీ ముఖంలో ఏదో అనీజీనెస్ కనిపిస్తోంది? ఏమయింది?" ఉన్నట్లుండి అతని ప్రక్కకు వస్తూ మృదువుగా అడిగింది ఎయిర్ హోస్టెస్.

ఉలిక్కిపాటును నేర్పుగా కప్పిపెట్టుకొని చిరునవ్వు నవ్వాడు షాడో.

అంత చక్కటి ప్లెజంట్ ఎట్మాస్ఫియర్‌లో తనకు ఏదో ప్రమాదం గోచరిస్తోందని అంటే నమ్ముతుందా ఆమె?

ఏదో కీడు జరుగబోతున్నదని తన అంతరాత్మ డేంజర్ సిగ్నల్స్ పంపిస్తున్నట్టు చెపితే విరగబడి నవ్వకుండా ఊరుకుంటుందా?

"నథింగ్ బేబి... విమానంలో ప్రయాణం చేయటం నాకు కొత్త. అందుకే కొంచెం ఖంగారుగా వుంది..." అంటూ మరో సిగిరెట్‌ని వెలిగించుకున్నాడు షాడో.

తను ఎవరినీ అనుసరించటం లేదు తనకు తెలిసినంత వరకూ విమానంలో శత్రువులు ఎవరూ లేరు. మరి ఎందుకీ అనీజీ ఫీలింగ్?

తనకు తనే నచ్చచెప్పుకోవటానికి ఎంత ప్రయత్నించినా ప్రయోజనం ఏమీ లేకపోయింది. జరుగరానిది ఏదో జరుగబోతున్నదనే భావం అతని మనస్సును పూర్తిగా ఆవరించుకుంది.

అతని ముఖంలోకే పట్టి పట్టి చూస్తున్న ఎయిర్ హోస్టెస్‌కి ఏమీ అర్థం కాలేదు...మరో అరగంటలో స్విట్జర్లాండ్ దేశంలోని బెర్న్ ఎయిర్ పోర్టులో లాండ్ అవుతుంది విమానం . ఎయిర్‌పోర్ట్‌లో వుండే డాక్టర్స్‌ని పిలిపించి అతన్ని ఒకసారి చెక్ చేయించటం మంచిదనే నిశ్చయానికి వచ్చి వెనుతిరిగిందామె.

"హేండ్సప్ మిస్... గోలచేస్తే ప్రాణాలు పోతాయి." చటుక్కున లేచి ఆమె దారికి అడ్డం నిలబడుతూ హెచ్చరించాడు ఒక ప్రయాణీకుడు.

నల్లగా నిగనిగ మెరుస్తున్న పెద్ద రివాల్వర్ ఒకటి వుంది అతని చేతిలో.

కెవ్వున అరిచి వెనక్కు తూలింది ఎయిర్ హోస్టెస్.

చేతిలోవున్న సిగరెట్ ని యాష్ ట్రేలోకి విసిరి ప్రక్కకు వంగాడు షాడో. ఎయిర్ హోస్టెస్ క్రింద పడకముందే చేతులు జాచి గట్టిగా పట్టుకున్నాడు.

"అటెంక్షన్ ఎవ్రీ బడీ... అల్లరి చేయకుండా కూర్చుంటే ఎవరికీ ప్రమాదం వాటిల్లదు. కొన్ని కారణాల వల్ల ఈ విమానాన్ని మేము హైజాక్ చేస్తున్నాము. దయ చేసి మాతో సహకరించండి..." పొడుగాటి మిషన్ గన్‌ని పట్టుకొని, మరో సీటులోనుంచి లేస్తూ ప్రయాణీకులందరినీ హెచ్చరించాడు ఇంకో వ్యక్తి.

అటువంటి మారణాయుధాలు పట్టుకొని అసలు విమానంలోకి వాళ్ళు ఎలా రాగలిగారో షాడోకి అంతుబట్టలేదు. స్పృహ కోల్పోయిన

ఎయిర్ హోస్టెస్ ని అలాగే పొదివి పట్టుకొని కదలకుండా కూర్చుండి పోయాడతను.

రివాల్వర్‌ని పట్టుకున్న హైజాకర్ గబగబా పైలట్ కాబిన్ లోకి పరుగుతీశాడు. ఐదు నిముషాల తరువాత స్విట్జర్‌లాండ్ వైపు ప్రయాణం చేస్తున్న విమానం కాస్తా ప్రక్కకు తిరిగి ఇటలీవైపు మరలింది. మరో అరగంట తరువాత ప్రొతలుచేస్తూ ట్యూరిన్ ఎయిర్‌పోర్ట్‌లో లాండ్ అయింది.

రెడీగా వున్నారు ఎయిర్ పోర్ట్ సెక్యూరిటీ గార్డులు విమానం కదలకుండా నిలబడగానే గన్స్ తో చుట్టుముట్టారు.

"మర్యాదగా లొంగిపోండి... ప్రయాణీకులకుగాని. విమానానికి గాని ఏమాత్రం ప్రమాదం జరిగినా మిమ్మల్ని కాల్చి చంపేస్తాం... లొంగిపోండి..." హేండ్ మైక్‌లో హైజాకర్ల నుద్దేశించి వార్నింగ్ యిచ్చాడు ఒక సెక్యూరిటీ అధికారి. పది నిముషాల పాటు తీవ్రంగా ఆలోచించారు హైజాకర్లు. ఏదో నిర్ణయానికి వచ్చినట్లు తలలు విదిలించి, చేతుల్ని గాలిలోకి ఎత్తారు.

క్షణాలమీద సెట్ రైట్ అయిపోయింది వ్యవహారం బిలబిలలాడుతూ లోపలికివచ్చి, వారిని బంధించారు ట్యూరిన్ ఎయిర్ పోర్ట్ సెక్యూరిటీ సిబ్బంది.

"ఇట్సాల్ రైట్ జంటిల్మన్... మీకు ఇక ఎటువంటి భయమూ అవసరంలేదు. మా కాంటీన్‌లో ఆతిథ్యం స్వీకరించి, వెంటనే వెళ్ళిపోదురుగాని... కమాన్..." అంటూ ప్రయాణీకులను ఆహ్వానించాడు అధికారి.

తేలికగా నిట్టూర్చి ఒకరి వెనుక ఒకరుగా విమానం దిగారు ప్రయాణీకులు. తమలో తాము మాట్లాడుకుంటూ కాంటీన్ వైపు కదిలారు.

చేతుల్లోవున్న ఎయిర్ హోస్టెస్‌ని ఒక గార్డుకు అప్పగించి, తనుగూడా క్రిందికి వచ్చాడు షాడో.

జరిగిన సంఘటనలు అతన్ని మరింతగా కలవరపెట్టటం ప్రారంభించాయి. సెక్యూరిటీ గార్డుల్ని చూడగానే బెంబేలెత్తి లొంగిపోయారు హైజాకర్లు. అంత భయంవున్న వాళ్ళు అసలా పని ఎందుకు చేశారు...

అంతా ముందే ప్లాన్ వేసుకొన్నట్లు చాలా తాపీగా మాట్లాడారు సెక్యూరిటీ అధికార్లు. హైజాకింగ్ జరుగుతుందని వాళ్ళకి తెలుసా??

"ప్లీజ్ సర్... వన్ మినిట్... మీ పాస్‌పోర్టు చూపిస్తారా?" ఉన్నట్లుండి షాడో దారికి అడ్డంవస్తూ అడిగాడు ఒక అధికారి.

నొసలు ముడివేస్తూ, పాంటు జేబులో వున్న పాస్‌పోర్ట్‌ని తీసి, అతనికి అందించాడు షాడో.

క్రింది నుంచి పైదాకా జాగ్రత్తగా చెక్ చేశాడా అధికారి.

"ఐయామ్ సారీ సర్... మీరు నాతో ఆఫీసుకు రండి. ఇది ఫోర్జరీ పాస్‌పోర్టు..." పెదవులు విరుస్తూ సడన్‌గా అన్నాడు.

అప్రయత్నంగా బిగుసుకున్నాయి షాడో పిడికిళ్ళు.

తనది ఫోర్జరీ పాస్‌పోర్టా? వాటీజ్ దిస్ నాన్సెన్స్!!!

తన ఆలోచనలను మాటల్లోపెట్టే అవకాశం అతనికి లభించలేదు. గబగబా వచ్చి అతన్ని చుట్టుముట్టారు పదిమంది గార్డులు.

అప్పుడు అవగతం అయింది షాడోకి.

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/kbook.php?id=884](http://kinige.com/kbook.php?id=884)**

* * *

**Read other books of Mr. Madhubabu @**

**[http://kinige.com/kbrowse.php?via=author&id=20](http://kinige.com/kbrowse.php?via=author&id=20)**